క్లుప్తంగా

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించండి


వివరాలు తెలుసుకుంటున్న డీఎంహెచ్‌ఓ డాక్టర్ యుగంధర్

బుక్కరాయసముద్రం: ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్ యుగంధర్ సిబ్బందికి సూచించారు. గురువారం రేకులకుంటలో హెల్త్, వెల్‌నెస్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సెంటర్‌లో రికార్డును పరిశీలించి సిబ్బంది వివరాలు తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి సేవలందిస్తున్నారని ఆరా తీశారు. కొర్రపాడు డాక్టర్ శ్రీహర్ష, డీఐఓ డాక్టర్ మహేంద్రనాథ్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు మంచి రోజులు


పిల్లలకు ప్రీ స్కూల్ కిట్లు అందించిన ఎమ్మెల్యే వైవీఆర్

గుంతకల్లుటౌన్: వైఎస్సార్ ప్రభుత్వ హయాంలో అంగన్‌వాడీ కేంద్రాలకు మంచిరోజులొచ్చాయని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని గంగాఉమామహేశ్వరనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు ఎమ్మెల్యే కిట్లను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల రూపురేఖలను మార్చిన ఘనత జగనన్న ప్రభుత్వానిదేనన్నారు. అనంతరం పలువురు గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. కౌన్సిలర్ అరుణ, కోఆప్షన్‌సభ్యుడు ఫ్లయింగ్‌మాబు, మున్సిపల్ మాజీ చైర్మన్ రామాంజినేయులు, సీడీపీఓ ఢిల్లీశ్వరి, ఏసీడీపీఓ నాగమణి, సూపర్‌వైజర్లు పుష్పావతి, శ్రీదేవి పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు


భూమిపూజ చేస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

బుక్కరాయసముద్రం: రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడుతోందని ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరి సాంబశివారెడ్డి పేర్కొన్నారు. గురువారం వడియంపేట గ్రామంలో జలజీవన్ మిషన్ కింద రూ.50 లక్షలతో తాగుట్యాంక్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆలూరి సాంబశివారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సురక్షిత నీరు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక చర్యలు చేపడుతున్నారన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు ఆలూరి రమణారెడ్డి, మాజీ ఎంపీపీ రాజశేఖర్‌రెడ్డి, కొత్తపల్లి నాగలింగారెడ్డి, అనంత వెంకటరెడ్డి, నందినేని మల్లికార్జున, పురుషోత్తం, సర్పంచ్ నాగార్జున, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జనార్దన్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

బుక్కరాయసముద్రం: వడియంపేట వద్ద ఉన్న జాతీయ రహదారిపై గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు.. గుత్తివైపు నుంచి బెంగళూరుకు వెళుతున్న కేరళకు చెందిన కారు వడియంపేట వద్ద గుత్తి వైపు వెళుతున్న ఆర్టీసీ బస్సును ఢీకొంది. ప్రమాదంలో కారు డ్రైవర్ కాళ్లు విరిగాయి. క్షతగాత్రుడిని అనంతపురం తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

శ్రీ కృష్ణ ఆలయంలో ప్రభుత్వ సలహాదారు


పూజలు చేస్తున్న జ్వాలాపురం శ్రీకాంత్

గుత్తి రూరల్: కొత్తపేటలో వెలసిన శ్రీ కృష్ణ మందిరంలో రాష్ట్ర దేవదాయ శాఖ గౌరవ సలహాదారు జ్వాలాపురం శ్రీకాంత్ ప్రత్యేక పూజలు చేశారు. గురువారం ఆలయానికి వచ్చిన శ్రీకాంత్‌ను ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం అర్చకులు తీర్థ ప్రసాదాలను అందించారు. అనంతరం ఆలయ ఆవరణలో గౌరవ సలహాదారుడు శ్రీకాంత్‌ను ఆలయ కమిటీ సభ్యులు పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించారు. బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పల ఆనంద్ కుమార్, కార్యవర్గ సభ్యులు సుధీంద్రనాథ్, వంశీకృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస యాదవ్, ఓబయ్య, ఏకాంతమయ్య పాల్గొన్నారు.

ప్రజాసేవే పరమావధిగా..


కరోనా సమయంలో ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య పరిస్థితి తెలుసుకుంటున్న వలంటీర్ కల్యాణ్

గుంతకల్లు రూరల్: కరోనా సమయంలో వలంటీర్లు యోధుల్లా ప్రజలకు సేవలందించారు. కరోనా ప్రభావిత ప్రాంతాల్లో ప్రాణాలకు తెగించి పని చేశారు. ఇందులో ని జీ.కొట్టాల గ్రామానికి చెందిన వలంటీర్ కల్యాణ్ ఒకరు. గ్రామంలో తనకు కేటాయించిన 67 కుటుంబాల్లో దాదాపు 3 కుటుంబాల సభ్యులు ఒకేసారి కరోనాబారిన పడితే 15 రోజుల పాటు వారికి ఏ కష్టం రాకుండా నిరంతరం వారికి అందుబాటులో ఉంటూ అవసరమైన అన్ని సౌకర్యాలను సమకూర్చి కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చాడు. వలంటీర్‌గా ప్రభుత్వం తనకు అప్పజెప్పిన పనులతోనే ఆగిపోని కల్యాణ్ అనాథ పిల్లలు, వృద్ధులకు తనవంతు సహాయ సహకారాలు అందజేస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచాడు.



కన్న కొడుకులా చూసుకున్నాడు....



కరోనా సమయంలో నేను, నా కోడలు, మనవరాలు ముగ్గురం ఒకేసారి కరోనా బారినపడి ఇంటి నుంచి బయటకు రాలేని పరిస్థితిలో నిలిచిపోయాం. మా విషయం తెలిశాక మా ఇంటి చుట్టుపక్కల వారు కనీసం ఇంటి నుంచి బయటకు కూడా వచ్చేవారు కాదు. దీంతో మరింత భయాందోళనకు గురయ్యాం. అలాంటి సమయంలో వలంటీర్ కల్యాణ్ తన ప్రాణాలకు తెగించి 15 రోజుల పాటు మా బాగోగులు చూసుకున్నాడు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ మాకు ఎప్పుడు ఏమి అవసరమైన దగ్గరుండి అన్నీ తానే అయి చూసుకున్నాడు. –దస్తగిరమ్మ, జీ.కొట్టాల

జగనన్న సురక్ష.. ప్రజలకు శ్రీరామరక్ష

- ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

గుంతకల్లుటౌన్: అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు, సేవలు అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమం రాష్ట్ర ప్రజలకు శ్రీరామరక్ష అని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. గురువారం ఎమ్మెల్యే తన క్యాంప్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. దేశచరిత్రలో ఎన్నడూ లేని విధంగా సీఎం వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి దూర ఆలోచన చేసి అర్హత ఉన్నవారు నష్టపోకూడదని భావించి అవసరమైన 11 రకాల ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లను ఉచితంగా అందజేస్తున్నారన్నారు. నియోజకవర్గంలోని 92 వార్డు,గ్రామ సచివాలయాల్లో ఇప్పటివరకు 66 సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించగా 28,448 వినతులు స్వీకరించి 27,772 మందికి నయాపైసా యూజర్‌చార్జీలు లేకుండా సర్టిఫికెట్లు(కుల,ఆదాయ,జనన,మరణ, ఫ్యామిలీ, మ్యుటేషన్,రేషన్‌కార్డు తదితర)లను అందజేశామన్నారు. గతంలో ప్రజలు రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ తిరిగినా పనులు కాక ఇబ్బందులు పడే రోజులు పోయాయని, జగనన్న ప్రభుత్వంలో ప్రజలకు అవసరమైన ఏ పనైనా సులువుగా, ఉచితంగా అందుతున్నాయన్నారు. మున్సిపల్ మాజీ చైర్మన్ జింకల రామాంజినేయులు, వార్డు సచివాలయాల మండల కన్వీనర్ గోవింద్‌నాయక్, పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు సుంకప్ప, మోహన్‌రావు, పామిడి అధ్యక్షుడు నారాయణరెడ్డి, కోఆప్షన్‌సభ్యుడు ఫ్లయింగ్‌మాబు, సీనియర్‌నాయకులు మార్కెట్‌వెంకటేష్, దేవేంద్రప్ప, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకిసర్కిల్ టు దోనిముక్కలబ్రిడ్జి వరకు సీసీ రోడ్డు

పాతగుంతకల్లు, జగనన్న కాలనీ ప్రజల సౌకర్యార్థం వాల్మీకి సర్కిల్ నుంచి దోనిముక్కల రోడ్ బైపాస్ బ్రిడ్జి వరకు రూ.3.20 కోట్లతో సీసీ రోడ్డు మంజూరైనట్లు ఎమ్మెల్యే వైవీఆర్ తెలిపారు. ధర్మవరం రైల్వే లెవెల్‌క్రాస్ గేట్ వద్ద ఆర్‌యూబీ నిర్మాణ పనులు అతిత్వరలో ప్రారంభమవుతాయన్నారు. కసాపురం రోడ్డులో ఆర్‌యూబీ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారని, ఇందుకు అవసరమైన నిధులు కేటాయించాలని ఇటీవల కళ్యాణదుర్గం వచ్చిన సీఎం వైఎస్.జగన్‌మోహన్ రెడ్డిని కోరగా నిధులు విడుదల చేయాలని ఉన్నతాధికారులను సీఎం ఆదేశించినట్లు ఎమ్మెల్యే ప్రకటించారు.

సీఎం జగన్‌తోనే అన్నివర్గాల అభివృద్ధి


బాచుపల్లిలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి


సంక్షేమ లబ్ధిని తెలియజేస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

గుత్తి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం బాచుపల్లిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యేకు వైఎస్సార్ సీపీ నాయకులు మేళతాళాలు, తప్పెట్లతో ఘన స్వాగతం పలికి పూల మాలలు, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే గ్రామంలో ప్రతి గడప వద్దకూ వెళ్లి నాలుగేళ్లలో ప్రజలకు అందిన లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్ పాలనలో ప్రతి గ్రామం, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందుతోందన్నారు. చంద్రబాబు అబద్ధపు హామీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మోసపూరిత హామీలను ఇవ్వడం అధికారంలోకి వచ్చాక వాటిని విస్మరించడం బాబు నైజమన్నారు. అబద్ధాలను నిజమని ఎల్లో మీడియా ద్వారా ప్రచారం చేయడంలో బాబు సిద్ధహస్తుడన్నారు. అర్హతే ప్రామాణికంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ప్రజలకు ఉపయోగపడే అనేక సంక్షేమ కార్యక్రమాలను చేస్తుంటే ఓర్వలేని ప్రతి పక్షాలు బురదజల్లుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి పక్షాలను పట్టించుకోకుండా ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా సీఎం జగన్ ముందుకు వెళ్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మునిసిపల్ వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి, ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి, సర్పంచ్ కర్లకుంట రమేష్‌బాబు, మార్కెట్ యార్డు చైర్ పర్సన్ సునీలా యాదవ్, స్థానిక నాయకులు కృష్ణమోహన్‌నాయుడు, రవి నాయుడు, శ్రీనివాసులు, అంజినప్ప, మునగాల శివశంకర్, రంగయ్య కో–ఆప్షన్ సభ్యుడు ఖాసీమ్ వలి, బాల రంగయ్య, ఆనంద్, వైఎ స్సార్ సీపీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి, మండల కన్వీనర్ గోవర్దన్ రెడ్డి, సచివాలయ రూరల్ కన్వీనర్ సుభాష్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కోనా మురళీధర్ రెడ్డి, నాయకులు క్రషర్ మధు, మల్లయ్యయాదవ్, గురుప్రసాద్ యాదవ్, ప్రవీణ్‌కుమార్ యాదవ్, బేడల వెంకట్రాముడు, తురకపల్లి మాజీ సర్పంచ్ ఎంసీ.నాగరాజు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

అర్హులందరికీ న్యాయం

నార్పల: జగనన్న ప్రభుత్వంలో అర్హులందరికీ న్యాయం జరుగుతోందని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. గురువారం ఆమె పులసలనూతల గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్లలో ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించారు. గ్రామానికి చెందిన చవట చంద్ర కుటుంబానికి రూ.4,51,688, సిద్ద నారాయణస్వామి కుటుంబానికి రూ.3,66,645 లబ్ధి కలిగిందని తెలియజేశారు. గ్రామస్తులు పలు సమస్యలు తన దృష్టికి తీసుకురాగా వెంటనే వాటిని పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాదయాత్రలో ప్రజల కష్టాలను విన్న జగనన్న వారి సమస్యలు పరిష్కరించాలనే ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా పేదలకు ఇన్ని సంక్షేమ పథకాలు అందలేదన్నారు. పేదల అభివృద్ధే లక్ష్యంగా జగనన్న పని చేస్తున్నారన్నారు. అనంతరం ఎస్‌ఐ రాజశేఖరరెడ్డి జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి సమక్షంలో నాయకులు, కార్యకర్తలు ఎస్‌ఐతో కేక్ కట్ చేయించారు. ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, రాష్ట్ర ఎంఎస్‌ఎంఈ డైరెక్టర్ నిట్టూరు రఘునాథ్‌రెడ్డి, అనంతపురం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి, నార్పల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ నాగేశ్వరావు, సొసైటీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, జిల్లా అధికారి ప్రతినిధి మిద్దె కుళ్లాయప్ప, వైస్ ఎంపీపీ వెంకటలక్ష్మమ్మ, నాయకులు వెంకటస్వామి, చంద్ర,రాజన్న, ఆంజనేయులు, జగన్, రవి,శివ తదితరులు పాల్గొన్నారు.

నేడు'గడప గడపకూ మన ప్రభుత్వం'

గుత్తి రూరల్: లచ్చానుపల్లి గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ చిట్రా శ్రీనివాసులు, ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి గురువారం తెలిపారు.

నార్పల: సుల్తాన్‌పేటలో శుక్రవారం ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎంఎస్‌ఎంఈ డైరెక్టర్ రఘునాథ్‌రెడ్డి,అనంతపురం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి తెలిపారు.

పథకాలను రైతులకు తెలియజేయండి

బుక్కరాయసముద్రం: ప్రభుత్వం అందించే పథకాలను రైతులకు సక్రమంగా అందించాలని ఎంపీపీ సునీత పేర్కొన్నారు. గురువారం మండల వ్యవసాయ కార్యాలయంలో పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ, జిల్లా పట్టు పరిశ్రమ శాఖ అధికారి ఆంజనేయులు హాజరై మాట్లాడారు. అగ్రి అడ్వయిజరీ బోర్డు చైర్మన్ కొండన్న, శివారెడ్డి, సెరికల్చర్ అధికారి మెహతాజ్ సుల్తానా, ఏఈఓ జ్యోతి, పూల నారాయణస్వామి, ఆర్బీకే సిబ్బంది పాల్గొన్నారు.

కేసు నమోదు

తాడిపత్రి: గుర్తు తెలియని ముగ్గురు యువకులు మైనర్ బాలికను వేధింపులకు గురి చేసిన విషయమై కేసు నమోదు చేసినట్లు రూరల్ పోలీసులు తెలిపారు. మండలంలోని తలారిచెరువు గ్రామానికి చెందిన మైనర్ బాలిక సమీపంలోని పాఠశాలకు సైకిల్‌పై వెళుతున్న సమయంలో గుర్తుతెలియని ముగ్గురు యువకులు బైక్‌పై వచ్చి ప్రేమ పేరుతో బెదిరించినట్లు బాలిక కుటుంబ సభ్యులకు తెలియజేసింది. బాలిక కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, విచారణ చేపట్టినట్లు రూరల్ పోలీసులు తెలిపారు.

నిరుపేదలకు జగనన్న సురక్ష వరం


మహిళకు సర్టిఫికెట్ అందిస్తున్న సాంబశివారెడ్డి

బుక్కరాయసముద్రం: జగనన్న సురక్ష కార్యక్రమం నిరుపేదలకు వరంలాంటిదని ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొన్నారు. గురువారం వడియంపేట, రెడ్డిపల్లి సచివాలయాల్లో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. అర్హత ఉన్న ఏ ఒక్క లబ్ధిదారుడూ పథకాలు అందకుండా మిగిలిపోకూడదన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం కార్యక్రమం చేపట్టిందన్నారు. ఎంపీపీ సునీత, జెడ్పీటీసీ భాస్కర్, మండల స్పెషలాఫీసర్ శ్రీదేవి, ఎంపీడీఓ విజయభాస్కర్, వైఎస్సార్ సీపీ నాయకులు ఆలూరు రమణారెడ్డి, గువ్వల రాజశేఖర్‌రెడ్డి, కొత్తపల్లి నాగలింగారెడ్డి, అనంత వెంకటరెడ్డి, బుల్లే నారాయణస్వామి, సర్పంచులు ఎర్రిస్వామి, నాగార్జున, జేసీఎస్ మండల కన్వీనర్ బయపరెడ్డి, రామచంద్రారెడ్డి, పురుషోత్తం, నందినేని మల్లికార్జున పాల్గొన్నారు.

శింగనమల: కల్లుమడిలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ నిర్మలాకుమారి 299 ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పక్కీరమ్మ, ఎంపీటీసీ నల్లప్ప, వైఎస్సార్‌సీపీ నాయకులు కొండయ్య, ఎస్‌వీ నారాయణ, రవికుమార్, రమణపాల్గొన్నారు.

పుట్లూరు: మడ్డిపల్లి, కుమ్మనమల గ్రామ సచివాలయాల్లో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో 314 మందికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. సింగిల్ విండో ప్రెసిడెంట్ రామసుబ్బారెడ్డి , సర్పంచ్ శ్రీదేవి, ఎంపీటీసీ రంగమ్మ, తహసీల్దార్ మోహన్‌కుమార్, ఎంపీడీఓ యోగానందరెడి పాల్గొన్నారు.

యల్లనూరు. చింతకాయమంద గ్రామ సచివాలయం వద్ద స్పెషల్ ఆఫీసర్ ఫిరోజ్ ఖాన్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. 129 మందికి ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. ఉప సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, ఎంపీడీఓ వీర్రాజు పాల్గొన్నారు.

పెద్దవడుగూరు : మండల కేంద్రంలోని సచివాలయం 1,2 ల వద్ద గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఎంపీపీ శ్రీదేవి, తహసీల్దార్ నాగభూషణ, ఎంపీడీఓ కుళ్లాయిస్వామి 1,461 మందికి ధ్రువీకరణ పత్రాలు అందించారు. మండల సచివాలయ కన్వీనర్ మల్లేనిపల్లి వేణుగోపాల్, వైఎస్సార్‌సీపీ నాయకులు శివారెడ్డి, వీరారెడ్డి, శివశంకర్‌యాదవ్ పాల్గొన్నారు.

గుత్తి రూరల్: జక్కలచెరువులో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ చిట్రా శ్రీనివాసులు సర్టిఫికెట్లు అందించారు. సర్పంచ్ వాసుదేవరెడ్డి, వైఎస్సార్‌సీపీ నేత శేషారెడ్డి ఉన్నారు.

పెద్దపప్పూరు: చీమలవాగుపల్లి గ్రామ సచివాలయంలో గురువారం ఎంపీడీఓ రామకృష్ణ, ఈఓఆర్‌డీ కమలాబాయి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. సర్పంచు వీకే సుమతి, వైఎస్సార్‌సీపీజిల్లా పార్లమెంటు జనరల్ సెక్రటరీ రవిప్రసాద్ రెడ్డి, ఎంపీటీసీలు శంకరయ్య, నాగవేణి, సెక్రటరీ నాగరాజు, సచివాలయ కన్వీనర్లు నాగలింగేశ్వర్ రెడ్డి, వాసుదేవరెడ్డి, స్థానిక నేత రంగేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

గుత్తి: మున్సిపాలిటీలోని 7వ వార్డు సచివాలయంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 445 మందికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, కమిషనర్ శ్రీనివాసులు, వైస్ చైర్ పర్సన్లు బిందె వరలక్ష్మి, పద్మలత, కౌన్సిలర్లు నజీర్, మర్తాడు హసీనా పాల్గొన్నారు.

పామిడి: పట్టణ మదీనా–2 సచివాలయ ఆవరణలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణ సచివాలయాల కన్వీనర్ బీ ఆసిఫ్, నాయకులు బీకే అన్వర్‌బాషా, సీ అబ్దుల్‌రజాక్, కే మహబూబ్‌భాష, ఆదామ్, ఎంపీడీఓ డీ ప్రభాకర్‌నాయక్ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.

వీఆర్‌ఏలకు పేస్కేల్ అమలు చేయాలి

గుత్తి రూరల్: గ్రామ రెవెన్యూ సహాయకులకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పే స్కేల్ అమలు చేయాలని వీఆర్‌ఏలు కోరారు. గురువారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్‌ఏలు దీక్షలు చేపట్టారు. వీఆర్‌ఏల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు చిరంజీవి, నారాయణస్వామి, నాయకులు సుధాకర్, పెద్దన్న, జగదీష్, రామ్‌ప్రసాద్, శేఖర్, యుగంధర్, వినోద్, ధన పాల్గొన్నారు.

పామిడి: స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం వీఆర్‌ఏలు తమ సమస్యల పరిష్కారం కోసం నిరసన దీక్షలు చేపట్టారు. సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్ ప్రసాద్, ఉపాధ్యక్షుడు జీ శ్రీనివాసులు, కోశాధికారి ఎస్ సుంకన్న పాల్గొన్నారు.

పెద్దవడుగూరు : వీఆర్‌ఏల సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘం నాయకులు నారాయణస్వామి, సుబ్రమణ్యం పేర్కొన్నారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద వీఆర్‌ఏలు ధర్నా నిర్వహించారు.

సంక్షిప్త సమాచారం

జూదరుల అరెస్ట్

గుంతకల్లు రూరల్: నక్కనదొడ్డి గ్రామ శివారుల్లో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను బుధవారం రాత్రి సెబ్ పోలీసులు అరెస్ట్ చేసినట్లు రూరల్ ఎస్‌ఐ సురేష్ తెలిపారు. నిందితుల నుంచి రూ.7 వేల నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు.

అంగన్‌వాడీ భవన నిర్మాణానికి భూమిపూజ

గార్లదిన్నె: ముకుందాపురంలో గురువారం అంగన్‌వాడీ భవనం నిర్మాణానికి సర్పంచు హిమకుమారి భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వాణి మాట్లాడుతూ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో రూ.16 లక్షలతో భవన నిర్మిస్తున్నామన్నారు. సీఐ అస్రార్‌బాషా, ఎస్‌ఐ సాగర్ పాల్గొన్నారు.

యూ విన్ పోర్టల్‌పై అవగాహన

గార్లదిన్నె: గర్భిణులు, చిన్నపిల్లలకు అవసరమైన టీకా కోసం యు విన్ పోర్టల్లో స్లాట్ బుక్ చేసుకోవచ్చని పీహెచ్‌సీ వైద్యాధికారి షమీన్‌తాజ్ పేర్కొన్నారు. గురువారం స్థానిక పీహెచ్‌సీలో యూ విన్ పోర్టల్ పై ఆరోగ్య సిబ్బందికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్లు గౌతమి, దిలీప్‌కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా రైతుల అభ్యున్నతికి కృషి

పెద్దవడుగూరు: మహిళా రైతుల అభ్యున్నతికి మహిళా రైతుల ఉత్పత్తి దారుల పరస్పర సహాయక సంఘం కృషి చేస్తోందని మాస్టర్ ట్రైనర్ లక్ష్మి పేర్కొన్నారు. గురువారం స్థానిక షాదీఖానాలో 5వ వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహించారు.

వ్యక్తి ఆత్మహత్య

పామిడి: ఓబుళాపురంలో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల వివరాల మేరకు.. గ్రామానికి చెందిన అవివాహితుడైన మోహన్‌బాబు(37) కుటుంబ కలహాలతో బుధవారం అర్ధరాత్రి ఊజీ మాత్రలు మింగాడు. గమనించిన కుటుంబసభ్యులు గురువారం పామిడి ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

ఇద్దరికి రిమాండ్

యల్లనూరు: పార్నపల్లికి చెందిన బోనాసి చిన్నబాబు, కోవూరు వెంకటరమణమ్మను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ రామకృష్ణ గురువారం తెలిపారు. ఈనెల 12న నీర్జాంపల్లిలో భూమి విషయంలో ఘర్షణ జరిగింది. బాధితురాలు బోనాసి సరస్వతి ఫిర్యాదు మేరకు నిందితులను రిమాండ్‌కు పంపించామని ఎస్‌ఐ పేర్కొన్నారు.

ఉపాధి పనులు నాణ్యత గా చేయండి

యాల్లనూరు: ఉపాధి పనులను నాణ్యతగా చేయాలని ఏపీడీ వెంకటరత్నం ఆదేశించారు. గురువారం వేములపల్లి, చిలమకూరులో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించారు. మస్టర్లను తనిఖీ చేశారు. బినామీ పేర్లు రాసినా, నమోదు చేసినా కఠిన చర్యలు తప్పవని సిబ్బందిని హెచ్చరించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

బుక్కరాయసముద్రం: స్థానిక జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం వసుంధర, పీడీ గోపాల్‌రెడ్డి తెలిపారు. పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న అఖిల్, చరిత ఈ నెల 17న అనంతపురంలోని ఇండోర్ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారన్నారు. వీరు 21వ తేదీన తూర్పు గోదావరి జిల్లా రామచంద్రాపురంలో జరిగే రాష్ట్రస్థాయి బాస్కెట్ పోటీల్లో పాల్గొంటారన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను హెచ్‌ఎం, పీడీ అభినందించారు.

విద్యకు జగనన్న ప్రాధాన్యత

శింగనమల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని డీసీఎంఎస్ డైరెక్టర్ శ్రీరామిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాలను సరఫరా చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికే మొదటి విడతలో పాఠ్య పుస్తకాలు 80 శాతం సరఫరా చేసిందన్నారు. ఇక మిగిలిన పాఠ్యపుస్తకాలను సరఫరా చేసిందని, విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు. ఎంఈఓ శివప్రసాద్, మార్కెట్‌యార్డ్ డైరెక్టర్ శివశంకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం జడ్పీ హైస్కూల్‌లో మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు.

వీరారెడ్డిపల్లెలో ఫ్యామిలీ డాక్టర్ సేవలు

యాడికి: మండలంలోని వీరారెడ్డిపల్లెలో గురువారం ఫ్యామిలీ డాక్టర్ సేవలు అందించారు. యాడికి పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రీరామ్‌కుమార్ సుమారు 50 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులను అంద జేశారు. మధ్యాహ్నం ఇంటింటికి వెళ్లి రోగులను పరీక్షించారు. కార్యక్రమంలో 104 వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల జోలికెళ్లొద్దు

గుంతకల్లుటౌన్: విద్యార్థులు మాదకద్రవ్యాల జోలికెళ్లొద్దని వన్‌టౌన్ సీఐ రామసుబ్బయ్య సూచించారు. గురువారం పట్టణంలోని ఎస్‌జేపీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. మద్యం, గంజాయి, కొకైన్, గుట్కా, ఇతర మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారితే ఆరోగ్యం క్షీణించడమే కాకుండా జీవితం నాశనమవుతుందని సీఐ చెప్పారు. పాఠశాల హెచ్‌ఎం గోపాల్‌రెడ్డి, టీచర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అంత్యక్రియలకు 'ఆ నలుగురు' సాయం

గుంతకల్లుటౌన్: అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన ఒంటెద్దుబండి కార్మికుడు సూరి మృతదేహానికి ఆ నలుగురు సేవాసమితి సభ్యులు అంత్యక్రియలు నిర్వహించి మానవత్వాన్ని చాటారు. టూటౌన్ పోలీసుల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వాస్పత్రిలో మృతి చెందిన సూరి మృతదేహాన్ని పాతగుంతకల్లులోని హిందూ శ్మశానవాటికకు తరలించి అంతిమ సంస్కారాలు నిర్వహించారు.

వ్యక్తి మృతి

తాడిపత్రి: సజ్జలదిన్నె వద్ద ఈ నెల 10న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి గురువారం మృతి చెందాడు. రూరల్ పోలీసులు తెలిపిన వివరాలు..పట్టణంలోని పాతకోటకు చెందిన సుబ్బరాయుడు (50) కూలీ పనుల ద్వారా జీవనం సాగించేవాడు. పని నిమిత్తం బుగ్గ వైపు నుంచి తాడిపత్రికి వస్తున్న సమయంలో గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. కర్నూలు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న అతడు పరిస్థితి విషమించడం మృతి చెందినట్లు రూరల్ పోలీసులు తెలిపారు.

పీహెచ్‌డీ భారతికి ఆర్థికసాయం

శింగనమల: నాగులగుడ్డం చెందిన సాకే భారతి పీహెచ్‌డీ సాధించడంతో అభినందనలు వెల్లువెత్తున్నాయి. గురువారం లోలూరు క్రాస్ వద్ద నున్న హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం నాగులగుడ్డంకు వచ్చి రూ.20 వేలు ఆర్థిక సాయం అందజేశారు. స్కూల్ యాజమాన్యం రామసుబ్బారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, శంకర్‌నారాయణ తదితరులు పాల్గొన్నారు.

బీకేఎస్ మండల కమిటీ ఎన్నిక

రాప్తాడురూరల్: ప్రోగ్రెస్సివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (పీఆర్టీయూ) బుక్కరాయసముద్రం మండల కమిటీని ఎన్నుకున్నారు. వివరాలను జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు టి.పురుషోత్తమరెడడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి గురువారం వెల్లడించారు. బీకేఎస్ మండల కమిటీ అధ్యక్షుడిగా కె.బాలకృష్ణ నాయక్, ప్రధానకార్యదర్శిగా ఈ.సుధాకర్ రెడ్డి, ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గ నాయకులు పీఆర్టీయూ కేలండర్‌ను ఆవిష్కరించారు. పీఆర్టీయూ జిల్లా నాయకులు వై.చంద్రప్రసాద్ రెడ్డి, బి.లక్ష్మీప్రసాద్ రెడ్డి, లక్ష్మీనారాయణ, ఆదినారాయణరెడ్డి, పి.జయప్రకాష్, కె. సరస్వతి, భారతి తదితరులు పాల్గొన్నారు.

బూత్ స్థాయి ఏజెంట్లను ఏర్పాటు చేసుకోండి


మాట్లాడుతున్న తహసీల్దార్ మునివేలు

తాడిపత్రి అర్బన్: బూత్ స్థాయిలో ఏజెంట్లను ఏర్పాటు చేసుకోవాలని తహసీల్దార్ మునివేలు రాజకీయ పార్టీల నాయకులకు సూచించారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఓటరు నమోదుపై సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ శుక్రవారం బీఎల్‌ఓ ఓటరు జాబితా సవరణ ప్రక్రియ ప్రారంభిస్తారన్నారు. మున్సిపల్ కమిషనర్ జి.రవి, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

పుట్లూరు: భారత ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం శుక్రవారంనుంచి బీఎల్‌ఓలు ఓటరు జాబితా సవరణ చేపట్టనున్నట్లు డిప్యూటీ తహసీల్దార్ మల్లేష్‌ప్రసాద్ తెలిపారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో ఓటరు జాబితా పరిశీలనపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీతో సమావేశం నిర్వహించారు.

పెద్దవడుగూరు : ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా చూసుకోవాలని తహసీల్దార్ నాగభూషణ పేర్కొన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో వివిధ పార్టీల నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. బీఎల్‌ఓల వద్ద ఉన్న ఓటరు జాబితాల్లో తప్పులను సరిచూసుకోవాలని సూచించారు.